గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము

భారత వాతావరణ సంస్థ

ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం

లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

ANGRAU

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 13-11-2020

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2020-11-13 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2020-11-14 | 2020-11-15 | 2020-11-16 | 2020-11-17 | 2020-11-18 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 5.0 | 4.0 | 9.0 | 5.0 | 4.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.6 | 31.6 | 29.7 | 29.9 | 30.1 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.7 | 21.9 | 21.4 | 21.3 | 20.7 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 96 | 94 | 96 | 96 | 95 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 70 | 65 | 83 | 80 | 66 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 11.0 | 14.3 | 11.9 | 7.9 | 9.6 |
| గాలి దిశ (డిగ్రీ) | 68 | 60 | 69 | 68 | 68 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 3 | 8 | 8 | 7 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉన్నది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 29-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 20-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వర్ష సూచన ఉన్నందున ఆలస్యంగా కోతలు చేపట్టిన రైతులు ధాన్యం మరియు వేరుశనగను భద్రపరచుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం వేరుశనగ విత్తుకొనే రైతులు ధరణి, నారాయణి, కె-6, కె-7, కె-8, కదిరి అమరావతి, భీమ, TCGS-1157, TCGS-1073 వంటి రకాలను ఎన్నుకొని ఇమిడాక్లోప్రిడ్ 600 ఎఫ్.ఎస్. 2 మీ.లీ. + 4 మీ.లీ. నీరు కిలో విత్తనానికి చొ.న. విత్తనశుద్ధి చేసి ఆ తరువాత టేబుకోనజోల్ 1 గ్రా. (లేదా) మాంకోజెబ్ 3 గ్రా. కిలో విత్తనానికి చొ.న. కలిపి ఎకరానికి 60-70 కిలోల విత్తనం చొ.న వాడి, చ. మీ. కు 44 మొక్కలు ఉండేలా చూడాలి. |
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 మి.లీ./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| కంది | • పూత మొదలయ్యే దశలో ఉన్న కంది పంటలో కాయ తొలుచు పురుగు నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ./లీ. (లేదా) క్వినాల్ ఫాస్ 2.0 మి.లీ./లీ. (లేదా) అసిఫేట్ 1.5 గ్రా. లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి • కాయ దశలో వున్నప్పుడు ఇండాక్సికార్బ్ 1 మి.లీ. (లేక) స్పైనోసాడ్ 0.3 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మినుము మరియు పెసరలో ఆకుమచ్చ మరియు బూడిద తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా మాంకోజెబ్ 2.5 గ్రా. (లేక) క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) కార్బండిజెం 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మైజ్ | • రబీ మొక్క జొన్న విత్తుకోనేందుకు ప్రస్తుతం అనువైన సమయం. విత్తన శుద్ధి చేసి విత్తుకోవాలి. విత్తిన 24-48 గం.లలో నేలలో తేమ ఉండగానే అట్రజిన్ కలుపు మందు తేలిక నేలలలో ఎకరాకు 800 గ్రా. లేక బరువు నేలల్లో 1200 గ్రా. / 200 లీ. నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | • టమోట పంటలో సూది పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా ఎకరాకు 10 చొ.న లింగాకర్షక బుట్టలను అమర్చుకోవాలి. పురుగు ఉధృతి ఎక్కువగా వుంటే కొరాజన్ 0.4 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| వంకాయలు | వంగలో కొమ్మ మరియు కాయ తొలుచు పురుగు నివారణకు పురుగు సోకిన కొమ్మలను తుంచి దూరంగా పారవేయవలెను. ఫిరమోన్ ట్రాప్స్ ఎకరాకు 8 చొప్పున అమర్చుకోవాలి. పురుగు ఉధృతిని బట్టి నివారణగా స్పైనొసాడ్ 0.3 మి.లీ./లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి. |
| ములగ | ప్రస్తుత వాతావరణం మునగ పంటలో గొంగళి పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా క్వినాల్ ఫాస్ 2 మి.లీ./కిలో విత్తనానికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |